# తెలంగాణ కోసం మంత్రి పదవి వదులుకున్న మొదటి వ్యక్తి?

**జూన్ 3 తరువాయి**




**31. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అమరులైన 369 మందికి స్మారకంగా ఈ స్థూపం నిర్మించారు
2. గన్‌పార్క్ ఉన్న అమరవీరుల స్మారక స్థూపరూప శిల్పి ఎక్కా యాదగిరిరావు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ :** గన్‌పార్క్ ఉన్న అమరవీరుల స్మారక స్థూపరూప శిల్పి ఎక్కా యాదగిరిరావు. స్థూపం ప్రత్యేకత – 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అమరులైన 369 మందికి స్మారకంగా ఈ స్థూపం నిర్మించారు. నల్లరాతి స్థూపం అడుగు భాగంలో 9 రంధ్రాలు ఉంటాయి. ఈ రంధ్రాలు అమరవీరుల శరీరాల్లోకి దూసుకుపోయిన బుల్లెట్ గుర్తులు స్థూపంలో ఎర్రరాతి నల్లరాతిపై భాగంలో ఉంటుంది. ఈ ఎర్రరాతి సాహసాన్ని తెలుపుతుంది. ఈ పై భాగంలో మకర తోరణం ఉంటుంది. ఈ తోరణం అమరవీరులకు జోహార్లు సూచిస్తుంది. ఎర్రరాతి పై భాగంలో మళ్లీ నల్లరాతిలో 9 గీతలు ఉంటాయి. ఈ గీతలు 9 జిల్లాలను సూచిస్తాయి. నల్లరాతి స్తంభం పై భాగంలో ఎర్రరాతి ఉంటుంది. ఈ ఎర్రరాతిలో అశోక చక్రం ఉంటుంది. ఈ చక్రం ధర్మాన్ని, సాహసాన్ని, నిజాయితీని సూచిస్తుంది. ఈ స్థూపం చివరి భాగంలో 9 తెల్లరాతి పుష్పాలు ఉంటాయి. ఇవి శాంతికి, త్యాగానికి చిహ్నాలుగా ఉంటాయి. ఈ స్థూపం నిర్మాణం 1975లో పూర్తిచేశారు.

**32. తెలంగాణ మిగులు నిధులపై ఎవరి నేతృత్వంలో మిగులు నిధుల లెక్కలు తేల్చేందుకు కమిటీ ఏర్పడింది?**
ఎ) కుమార్ లలిత్
బి) సునీల్ కుమార్
సి) అనిల్ కుమార్
డి) నరేష్ కుమార్
**జవాబు : ఎ**

**వివరణ :** తెలంగాణ మిగులు నిధులపై కాగ్ అధికారి కుమార్ లలిత్ నేతృత్వంలో మిగులు నిధుల లెక్కలు తేల్చేందుకు కమిటీ ఏర్పడింది. 1969 జనవరి 19న జరిగిన అఖిలపక్ష ఒప్పందంలో భాగంగా 1969 జనవరి 23న కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేశారు.

**33. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, ఫిబ్రవరి 3న జీవో 36 ప్రాథమిక హక్కులకు వ్యవతిరేకం అని హైకోర్టు జీవో 36ను కొట్టేసింది
2. డివిజన్ బెంచ్ 1969, ఫిబ్రవరి 20న ముల్కీ రూల్స్ చెల్లుతాయని తీర్పునిచ్చింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ :** 1969 ఫిబ్రవరి 3న జీవో ప్రాథమిక హక్కులకు వ్యతిరేకం అని హైకోర్టు జీవో 36ను కొట్టేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు డివిజినల్ బెంచ్‌కు అప్పీల్ చేసింది. ఈ డివిజన్ బెంచ్ 1969 ఫిబ్రవరి 20న తేదీన ముల్కీ రూల్స్ చెల్లుతాయని తీర్పునిచ్చింది.

**34. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. ప్రత్యేక తెలంగాణను కోరిన తొలి రాజకీయ పార్టీగా 'స్వతంత్ర పార్టీ' చరిత్రలో నిలిచింది
2. గౌతు లచ్చన్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన వాడు
3. గౌతు లచ్చన్న అధ్యక్షతన సమావేశమైన స్వతంత్ర పార్టీ కార్యవర్గం 'ప్రత్యేక తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) పైవన్నీ సరైనవే
**జవాబు : డి**

**వివరణ :** ప్రత్యేక తెలంగాణ కోరిన 'తొలి రాజకీయ పార్టీ' – స్వతంత్ర పార్టీ
- గౌతులచ్చన్న అధ్యక్షతన సమావేశమైన స్వతంత్రపార్టీ చరిత్రలో నిలిచింది. గౌతులచ్చన్న ఆంధ్రప్రాంతానికి చెందినవాడు.

**35. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. కొలిశెట్టి రామదాసు పంతులు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆచరణలో పెట్టిన మొదటి వ్యక్తి
2. 1970, జనవరిలో కొలిశెట్టి రామదాసు ఆధ్వర్యంలో ఖమ్మం డిగ్రీ విద్యార్థి రవీంద్రనాథ్ రెండు వారాల పాటు నిరాహార దీక్ష చేపట్టారు.

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : ఎ**

**వివరణ :** కొలిశెట్టి రామదాసు పంతులు 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆచరణలో పెట్టిన మొదటి వ్యక్తి. ఇతను ఖమ్మం ఆర్ట్స్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ సోషియాలజీ పూర్తి చేసి అప్రెంటిషిప్‌గా సింగరేణి, బెల్లంపల్లి బొగ్గు గనుల్లో పనిచేశారు. తదనంతరం పై చదువుల కోసం మద్రాసు వెళ్లి డిప్లామా పూర్తి చేశారు. 1969 ఉద్యమాన్ని ప్రారంభించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించేదాకా ఆపకూడదనే కార్యాచరణను తొలిసారి ప్రారంభించింది ఖమ్మం జిల్లా ఇల్లందుకు చెందిన కొలిశెట్టి రామదాసు. ఖమ్మంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఒక్కొక్కరిని చేరదీసి జిల్లాలన్నీ తిరిగి నాయకులను, కార్మికులను, ఉద్యోగులను, విద్యార్థులను కలిసి 1969 జనవరిలో ఖమ్మం డిగ్రీ విద్యార్థి రవీంద్రనాథ్‌తో రెండు వారాల ఆమరణ నిరాహారదీక్ష చేయించిన మార్గదర్శి కొలిశెట్టి రామదాసు.

**36. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, జనవరి 13న వరంగల్ నగరంలోని మేధావులు సమావేశమై తెలంగాణ పరిరక్షణల కమిటీని స్థాపించారు
2. తెలంగాణ పరిరక్షణల కమిటీకి అధ్యక్షుడిగా స్వాతంత్ర్య సమరయోధుడు కాటం లక్ష్మీనారాయణను ఎన్నుకొన్నారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : బి**

**వివరణ :** 1969 జనవరి 13న హైదరాబాద్‌లోని మేధావులు సమావేశమై 'తెలంగాణ పరిరక్షణల కమిటీ'ని స్థాపించారు. తెలంగాణ పరిరక్షణల కమిటీకి అధ్యక్షుడిగా స్వాతంత్ర్య సమరయోధుడు 'కాటం లక్ష్మీనారాయణ'ను ఎన్నుకొన్నారు.

**37. తెలంగాణ కోసం మంత్రి పదవి వదులుకున్న మొదటి వ్యక్తి?**
ఎ. కొండా లక్ష్మణ్
బి. కాళోజీ నారాయణ రావు
సి. చంద్రశేఖర్ రావు
డి. హరీశ్ రావు
**జవాబు : ఎ**

**వివరణ :** కొండా లక్ష్మణ్ బాపూజీ తన మంత్రి పదవికి రాజీనామా
- 1969 మార్చి 28న తెలంగాణ సమస్యలపై ప్రాంతీయ ప్రతిపత్తి కోరుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తన మంత్రి పదవికి 23 రాజీనామా చేశాడు. తెలంగాణ కోసం మంత్రి పదవి వదులుకున్న మొదటి వ్యక్తి కొండాలక్ష్మణ్. మేఘాలయ వలె ప్రాంతీయ ప్రతిపత్తిని ఆయన కోరాడు. దీని ప్రకారం ప్రణాళిక, అభివృద్ధి, బడ్జెట్, ఉద్యోగులు తెలంగాణ నిర్వహించుకుంటుంది. ఈ సూచనలకు ప్రధాని, ముఖ్యమంత్రి, హైకమాండ్, అంగీకరించడం వల్ల మంత్రిపదవికి రాజీనామా చేసి ప్రత్యేక తెలంగాణ ఒకటే పరిష్కారమన్నాడు. 1969, మార్చి 30న కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ సమితిని ఏర్పాటు చేశారు.

**38. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 8 సూత్రాల పథకం ప్రకారం తెలంగాణ ఉద్యోగుల సమస్యలను అధ్యయనం చేసి రాజ్యాంగపరమైన పరిష్కారాలు సూచించడానికి జస్టిస్ వాంఛూ కమిటీని నియమించారు
2. 8 సూత్రాల పథకం ప్రకారం తెలంగాణ మిగులు నిధులను అంచనా వేయడానికి వసిష్ఠ భార్గవ అధ్యక్షతన ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించారు
3. జస్టిస్ వాంఛూ కమిటీ నివేదిక ప్రకారం ముల్కీ నిబంధనల అమలుకోసం రాజ్యాంగాన్ని సవరించే అవకాశం ఉందని స్పష్టం చేశారు
4. జస్టిస్ వశిష్ఠ భార్గవ కమిటీ ప్రకారం తెలంగాణ మిగులు నిధుల కుమార్ లలిత్ కమిటీ అంచనాల కంటే ఎక్కువ

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) పైవన్నీ సరైనవే
**జవాబు : ఎ**

**వివరణ :** జస్టిస్ వాంఛూ కమిటీ 1969 ఏప్రిల్ 11న ప్రధాని లోక్‌సభలో ప్రకటించిన మేరకు తెలంగాణ ఉద్యోగ సమస్యలను అధ్యాయనం చేసి రాజ్యాంగ పరమైన పరిష్కారాలు చూపించడానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి 'జస్టిస్ వాంఛూ' ఆధ్వర్యంలో న్యాయ నిపుణుల కమిటీని కేంద్ర ప్రభుత్వం 1969 ఏప్రిల్ 19న ఏర్పాటు చేసింది.

**చైర్మన్ – వాంఛూ సభ్యులు**
1. ఎం.సి. సెతల్వాడ్ (మాజీ అటార్నీ జనరల్)
2. నిరేన్ డే (నాటి అటార్నీ జనరల్)

కమిటీ సూచనలు –
- ఈ కమిటీ 1969లో నివేదిక సమర్పించింది. రాష్ట్ర ఉద్యోగాల్లో ఆ రాష్ట్రానికి ప్రాధాన్యం లభించేలా చట్టం చేసే అధికారం పార్లమెంటుకు ఉంది. కానీ ఒక రాష్ట్రంలో ఒక ప్రాంతం వారికి ప్రాధాన్యం లభించేలా చట్టం చేసే అధికారం పార్లమెంటుకు లేదు. ఈ కమిటీ ముల్కీ నిబంధనలు కొనసాగించడానికి వీలులేదని పేర్కొంది.
- 1969 ఏప్రిల్ 11న ప్రధాని ఇందిరా గాంధీ ప్రకటించిన ఎనిమిది సూత్రాల పథకంలో హామీ ఇచ్చినట్టుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ మిగులు నిధుల లెక్కలు తేల్చడానికి సుప్రీం కోర్టు న్యాయవాది 'వశిష్ఠ భార్గవ' ఆధ్వర్యంలో ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది.
- సభ్యులు 1– విహరిమధుర్, 2– హరిభూషన్ బార్ ఈ కమిటీకి కార్యదర్శిగా కృష్ణస్వామిని నియమించారు. తెలంగాణ మిగులు నిధులు లెక్కించడానికి కింది అంశాలను ఆధారాలుగా తీసుకోవాలని భార్గవ కమిటీ ప్రభుత్వాన్ని కోరింది.

అవి.. 1. పెద్ద మనుషుల ఒప్పందం – 1956 (పేరా – 1.3)
2. తెలంగాణ ప్రాంతీయ కమిటీకి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 1956లో కుదిరిన ఒప్పందం
3. 1969 జనవరి 19న జరిగిన అఖిల పక్ష సమావేశం భార్గవ కమిటీ ముందు వశిష్ఠ భార్గవ కమిటీ లలిత్ కమిటీ అంచనా కంటే రూ. 5.75 కోట్లు తక్కువ అంచనా వేసింది.

**39. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. మే 1న కోరికల రోజున పోలీసులు కాల్పుల్లో మరణించిన వారి జ్ఞాపకార్థం మే 18న హైదరాబాద్‌లో తెలంగాణ మృత వీరుల రోజును పాటించారు
2. చెన్నారెడ్డిని ఉద్యమంలోకి ఆహ్వానిస్తూ 'రావోయి రావోయి చెన్నారెడ్డి, ఇకనైనా రావేమి వెర్రి చెన్నారెడ్డి..' అంటూ సంగం రెడ్డి సత్యనారాయణ పాటలు పాడారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : బి**

**వివరణ :** మే 1న కోరికల దినం రోజున పోలీసుల కాల్పుల్లో మరణించిన వారి జ్ఞాపకార్థం మే 17న హైదరాబాద్‌లో తెలంగాణ మృత వీరుల రోజును పాటించారు. అప్పుడే ''లాఠీ, గోలీ భాయింగే తెలంగాణ లేయింగే'' నినాదం ఇచ్చారు.
- తెలంగాణ ఉద్యమం రోజు రోజుకు ఉధృతం అయ్యేకొద్దీ మర్రి చెన్నారెడ్డిపై ఒత్తిడి పెరుగుతూ వచ్చింది. చెన్నారెడ్డిని ఉద్యమంలోకి ఆహ్వానిస్తూ 'రావోయి రావోయి చెన్నారెడ్డి, ఇకనైనా రావేమి చెన్నారెడ్డి.. నీ కోసం మేమంత నిలిచి ఉన్నామురా రావోయి రావోయి మర్రి చెన్నారెడ్డి' అంటు సంగం రెడ్డి సత్యనారాయణ పాటలు పాడారు.


దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

**బీఎస్‌ఎఫ్‌లో..**

**సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్, అస్సాం రైఫిల్స్‌లో కింది పోస్టుల భర్తీకి బీఎస్‌ఎఫ్ నోటిఫికేషన్ విడుదల చేసింది.**
- మొత్తం ఖాళీలు: 1526
- పోస్టులు: హెడ్ కానిస్టేబుల్ (మినిస్టీరియల్, కంబాటెంట్ మినిస్టీరియల్, క్లర్క్) అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (స్టెనోగ్రాఫర్, కంబాటెంట్ స్టెనోగ్రాఫర్), వారెంట్ ఆఫీసర్ (పర్సనల్ అసిస్టెంట్)
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూలై 8
- వెబ్‌సైట్: https://rectt.bsf.gov.in

**ఐఐఎంలో...**

**జమ్మూలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 15
- పోస్టులు: సిస్టమ్స్ మేనేజర్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఆఫీస్ అసిస్టెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 26
- వెబ్‌సైట్: www.iimj.ac.in

**హాల్‌లో...**

**హైదరాబాద్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 20
- పోస్టులు: సీఎంఎం ఇంజినీర్, మిడిల్ స్పెషలిస్ట్, జూనియర్ స్పెషలిస్ట్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జూన్ 17
- వెబ్‌సైట్: www.hal-india.co.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్–1 ప్రిలిమ్స్ ప్రాక్టీస్ బిట్స్, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

# చందుపట్ల శాసనాన్ని వేయించిన వారు?




**36. కింది పేర్లతో వారు అమరులైన చోటును జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. యాదిరెడ్డి | 1. శాస్త్రిభవన్, న్యూఢిల్లీ |
| బి. శ్రీకాంత చారి | 2. అంబేద్కర్ విగ్రహం, ఎల్బీ నగర్ |
| సి. యాదయ్య | 3. ఓయూ క్యాంపస్ |
| డి. ఇషాన్ రెడ్డి | 4. ఎన్‌సీసీ గేట్ |

1) ఎ–1, బి–2, సి–4, డి–3 2) ఎ–3, బి–4, సి–2, డి–1
3) ఎ–4, బి–1, సి–2, డి–3 4) ఎ–1, బి–3, సి–4, డి–2

**37. కింది వ్యాఖ్యానాల్లో సరికానిది గుర్తించండి.**
1. ఆర్టికల్ 3 ప్రకారం పార్లమెంట్‌కు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడానికి అధికారం ఉంటుంది
2. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌కు వి. నారాయణ స్వామి ప్రత్యేక ఆహ్వానితుడు
3. ప్రత్యేక తెలంగాణను ఏర్పరచాలని కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గం 2013, జూలై 20న ఒక తీర్మాణం చేసింది
4. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గం తెలంగాణ విషయంలో ఎందుకు నిర్ణయం తీసుకుందో వివరించడానికి కాంగ్రెస్ నాయకత్వం ఏకే ఆంటోనీ అధ్యక్షతన ఒక కమిటీని 2013, జూలై 30న నియమించింది.



**38. జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. నవ తెలంగాణ పార్టీ | 1. ఇంద్రారెడ్డి |
| బి. తెలంగాణ సాధన సమితి | 2. నాగం జనార్దన్ రెడ్డి |
| సి. జై తెలంగాణ పార్టీ | 3. టీ దేవేందర్ రెడ్డి |
| డి. తెలంగాణ నగర సమితి | 4. ఆలె నరేంద్ర |

1) ఎ–2, బి–1, సి–4, డి–3 2) ఎ–4, బి–2, సి–3, డి–1
3) ఎ–1, బి–3, సి–4, డి–2 4) ఎ–3, బి–4, సి–1, డి–2

**39. జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. బైండ్ల | 1. జమిడిక |
| బి. బుడబుక్కల | 2. ఢమరుకం |
| సి. పద్మశాలి | 3. సాధనా శూరులు |
| డి. కోయలు | 4. రేలా నృత్యం |

1) ఎ–2, బి–4, సి–3, డి–1 2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–4, బి–1, సి–2, డి–3 4) ఎ–1, బి–4, సి–2, డి–3

**40. కింది వ్యాఖ్యలను పరిశీలించి సరైన సమాధానాన్ని గుర్తించండి.**
ఎ. శాతవాహనుల కాలంలో వ్యవసాయం ఆదాయానికి ప్రధాన ఆధారం
బి. వ్యవసాయ ఉత్పత్తిలో సగం భూమిశిస్తుగా వసూలు చేశారు
సి. తొలి శాతవాహనులు వైదిక మతాన్ని అనుసరించారు
డి. మలి శాతవాహనులు బౌద్ధ మతాన్ని పోషించారు
1) బి, సి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి

**41. ప్రతిపాదన (ఎ) – శాతవాహన సమాజం పితృస్వామ్య స్వభావం కలిగింది**
**కారణం (ఆర్) – కొంతమంది మలిశాతవాహన రాజులు తమ పేరుకు ముందు తల్లిపేరును ఉపయోగించారు**
1. (ఎ), (ఆర్) రెండూ నిజం, కానీ (ఆర్), (ఎ)కు సరైన వివరణ కాదు
2. (ఎ) నిజం, (ఆర్) తప్పు
3. (ఎ) తప్పు, (ఆర్) నిజం
4. (ఎ), (ఆర్) రెండూ నిజం, (ఆర్), (ఎ)కు సరైన వివరణ

**42. జతపరచండి.**

| | |
|---|---|
| (ఎ) నానాఘాట్ శాసనం | 1. మూడో పులోమావి |
| (బి) నాసిక్ శాసనం | 2. ఖారవేలుడు |
| (సి) హాతిగుంఫా శాసనం | 3. నాగానిక |
| (డి) మ్యాకదోని శాసనం | 4. గౌతమి బాలశ్రీ |

1) ఎ–4, బి–3, సి–2, డి–1 2) ఎ–2, బి–1, సి–3, డి–4
3) ఎ–1, బి–2, సి–3, డి–4 4) ఎ–3, బి–4, సి–2, డి–1

**43. కాకతీయులకు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానాన్ని గుర్తించండి.**
ఎ. కాకతీయుల కాలంలో వ్యవసాయం ప్రధానవృత్తి
బి. అడవులను నరికి నూతన ప్రాంతాలను సాగులోకి తీసుకువచ్చారు
సి. భూమిశిస్తును ధన, ధాన్య రూపేణ వసూలు చేయడం జరిగింది
డి. నీటిపారుదలకు ప్రాముఖ్యత ఇవ్వలేదు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, సి, డి 4) ఎ

**44. సరైన జతను గుర్తించండి.**
1. వేయిస్తంభాల గుడి – గణపతి దేవుడు
2. పద్మాక్షి ఆలయం – రుద్రేశ్వరుడు
3. చిత్రశాల – మాచల దేవి
4. రామప్ప దేవాలయం – రుద్రాంబ

**45. కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. మోటుపల్లి శాసనం | 1. కేతన |
| బి. చందుపట్ల శాసనం | 2. రుద్రమదేవుడు |
| సి. నీతిసారం | 3. గణపతిదేవుడు |
| డి. ఆంధ్రభాషా భూషణం | 4. పువ్వుల ముమ్మడి |

**సరైన సమాధానాన్ని గుర్తించండి.**
1) ఎ–3, బి–4, సి–2, డి–1 2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–2, బి–1, సి–3, డి–4 4) ఎ–1, బి–2, సి–3, డి–4

**46. కుతుబ్‌షాహీలకు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానాన్ని గుర్తించండి.**
ఎ. టావెర్నియర్ ప్రకారం హైదరాబాద్ నగరంలో 20000 మంది వేశ్యలు ఉండేవారు
బి. భూమిశిస్తు వసూలును వేలం వేసేవారు
సి. లండన్‌లోని ఒక వంతెనకు పురానాపూల్ ఒక నమూనా
డి. అబుల్‌హసన్ తానీషా భద్రాచలంలోని రాముని దేవాలయానికి మూడు గ్రామాలను దానం చేశారు
1) బి, సి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి

**47. జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. కొల్లూరు గనులు | 1. మొవ్వ |
| బి. హైదరాబాద్ నగరం | 2. కోహినూర్ |
| సి. కంచర్ల గోపన్న | 3. మీర్‌మెహీన్ అస్త్రబాది |
| డి. క్షేత్రయ్య | 4. దాశరథి శతకం |

1) ఎ–1, బి–2, సి–3, డి–4 2) ఎ–2, బి–3, సి–1, డి–4
3) ఎ–3, బి–2, సి–4, డి–1 4) ఎ–2, బి–3, సి–4, డి–1

**48. కింది వాటిని కాలానుక్రమంలో జతపరచండి**
ఎ. ఇబ్రహీం కుతుబ్‌షా బి. అబ్దుల్లా కుతుబ్‌షా
సి. మహ్మద్ కుతుబ్‌షా డి. జంషీద్
1) ఎ, సి, బి, డి 2) డి, ఎ, సి, బి 3) డి, ఎ, బి, సి 4) ఎ, డి, సి, బి

**49. సరికాని ప్రవచనాన్ని గుర్తించండి.**
1) మహబూబ్ అలీపాషా పాలనా కాలంలో బషీర్–ఉద్–దౌలా న్యాయశాఖ మంత్రి
2) సాలార్‌జంగ్ మ్యూజియాన్ని 1951, డిసెంబర్ 16న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రజల సందర్శనార్థం ప్రారంభించారు
3) నిజాం అలీఖాన్ పాలనా కాలంలో అలీనవాబ్‌జంగ్ ప్రసిద్ధ ఇంజినీర్

**50. కింది ప్రవచనాల్లో సరికానిది గుర్తించండి.**
1) ముజఫర్ జంగ్ ఫ్రెంచ్ గవర్నర్ అయిన డూప్లెకు నవాబ్ జాఫర్ జంగ్ అనే బిరుదును ప్రదానం చేశారు
2) ముజఫర్ జంగ్‌ను ఆర్కాట్ నవాబు అన్వరుద్దీన్ చంపాడు
3) 1753లో సలాబత్ జంగ్ ఉత్తర సర్కారులను ఫ్రెంచ్ వారికి అప్పగించారు
4) నిజాం ఉల్ ముల్క్ అసఫ్ జాహీ మరణానంతరం ఆయన కుమారుడు నాజర్ జంగ్ రాజు అయ్యాడు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 36.1 | 37.3 | 38.4 | 39.2 |
| 40.2 | 41.1 | 42.4 | 43.2 |
| 44.3 | 45.1 | 46.3 | 47.4 |
| 48.2 | 49.4 | 50.2 | |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్


**మీకు తెలుసా**
- మౌర్యులు దక్కన్‌ను జయించే నాటికి గోదావరి నుంచి తుంగభద్ర నదీ లోయవరకు చాలా ప్రాంతా ల్లో గ్రామాలు, చిన్న పట్టణాలు ఉండేవి.
- ఈ ప్రాంతాల్లో ఆనాటికే ఇనుముతో తయారు చేసిన వస్తువులను అమ్మేవారు. కొన్నిచోట్ల బంగారం గనుల నుంచి బంగారం తీసి ఆభరణాలు తయారు చేసేవారు.
- మిగతా ప్రాంతాల్లో చాలావరకు అడవులుండేవి. వాటిలో వేట, ఆహార సేకరణదారులు, పశుపాలకులు, చిన్నచిన్న ఆవాస ప్రాంతాల్లో నివసించేవారు.
- పుట్టుక, వివాహం వంటి వాటిలో దగ్గర బంధుత్వం కలిగిన ప్రజల సమూహాలను తెగలు అనేవారు.
- ఈ తెగలు, బృందాల్లో ముఖ్యమైన వారు బలమైన నాయకులుగా ఉండి వాటికి నాయకత్వం వహించారు.
- క్రమేపి వారు బలవంతులైన తెగ ప్రాంతాన్ని పాలించేవారు.
- మౌర్యుల పతనం తర్వాత ఈ తెగల నాయకులే చిన్న రాజులుగా అవతరించారు. వారిలో ఆంధ్ర శాతవాహనులు ఒకరు.
- ఆంధ్ర శాతవాహనులు కృష్ణా, గోదావరి డెల్టా వరకు విస్తరించి ఉన్న విశాల రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు.
- 2000 సంవత్సరాల క్రితం 200 ఏళ్లపాటు వారి పాలన సాగింది.
- వీరిలో కొందరు కృష్ణా నది తీరాన ఉన్న అమరావతి దగ్గర ధాన్యకటకాన్ని రాజధానిగా చేసుకొని పాలించారు.
- శాతవాహన రాజ్యస్థాపకుడు – శ్రీముఖుడు.
- గౌతమీ పుత్రశాతకర్ణి, వశిష్ఠపుత్ర పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి శాతవాహనుల్లో ప్రముఖులు.
- వీరు గ్రామ పెద్దలను, చిన్న రాజులను తమ ఆధీనంలోకి తీసుకొచ్చినా, వారి పాలనలో శాతవాహనులు జోక్యం చేసుకునేవారు కాదు.
- చాలా మంది 'గృహపతులు', వారి కుటుంబాల్లోని మహిళలు, వ్యాపారస్తులు, బౌద్ధ ఆరామాలు, స్థూపాలు నిర్మించడానికి సహకరించారు.